సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 24 । సెప్టెంబర్ । 2023



భక్తిశ్రద్ధలతో సహస్ర దీపార్చన

పాడేరులో పంచాయతీ కార్యాలయానికి సమీపంలోని గణపతి మండపం వద్ద భక్తి శ్రద్ధలతో సహస్ర దీపార్చన నిర్వహించారు.



గిరిజన మ్యూజియం అద్భుతం

అరకులోయలోని గిరిజన మ్యూజియం అద్భుతమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత నాయక్ అన్నారు. 8లో



క్రీడల్లో 'మారేడుమిల్లి' ప్రతిభ

క్రీడా పోటీల్లో మారేడుమిల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 8లో



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 85209 24191 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

24-09-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

సుబ్బారెడ్డితో జెడ్పీ చైర్‌పర్సన్ భేటీ



వైవీ సుబ్బారెడ్డిని కలిసిన ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

కొమ్మాది: రుషికొండలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. విజయదశమి నాడు విశాఖ నుంచి పరిపాలన ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.

ఐదు కిలోల కణితి తొలగింపు

- రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు

రంపచోడవరం : స్థానిక ఏరియా ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స చేశారు. శనివారం ఓ రోగికి కణితిని వైద్యులు తొలగించారు. అడ్డతీగల మండలం డి.భీమవరం గ్రామానికి చెందిన చిక్కాల లోవరాజు కుమారి లైపోసరకోమా (కణితి)తో బాధపడుతోంది. స్థానిక ఏరియా ఆస్పత్రిలో చేరిన ఆమెకు గైనకాలజిస్ట్ (ఆస్పత్రి సూపరింటెండెంట్) డాక్టర్ కె.లక్ష్మి ఆధ్వర్యంలో వైద్యులు పి.రాజేష్‌బాబు శస్త్రచికిత్స చేసి ఐదు కిలోల కణితిని తొలగించారు. ఇది చాలా అరుదైన శస్త్రచికిత్సగా వారు పేర్కొన్నారు. పేషెంట్ ఆరోగ్యంగా ఉన్నట్టు వారు పేర్కొన్నారు.

ఇదీ ముదపాక బండారుం

దొంగే దొంగ అన్నట్టు ఉంది తెలుగుదేశం నేతల వ్యవహారం. టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో భారీగా భూములను కబ్జా చేసి.. భూ రికార్డులను సైతం ట్యాంపరింగ్ చేసిన ఆ పార్టీ నేతలు ఓ వెలుగు వెలిగారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల భూ కబ్జాలను ఎండగడుతూ వేల కోట్ల విలువైన భూములను తిరిగి ప్రభుత్వ భూ బ్యాంకులోకి చేర్చింది. గతంలో జరిగిన తప్పుడు సర్వేలను సరిచేస్తూ.. అర్హులకు న్యాయం చేసేలా ముందుకు సాగుతోంది. గత ఎన్నికల ముందు వైఎస్సార్ సీపీ నేతలు భూకబ్జాలు చేస్తున్నారంటూ తప్పుడు ఆరోపణలతో కొంత మేర లబ్ధి పొందిన టీడీపీ.. ఇప్పుడు ఎన్నికల ముందు అదే పంథాను అవలంబిస్తోంది. ఈ నేపథ్యంలో వాస్తవ విషయాలను ప్రజలకు వివరించేందుకు టీడీపీ నేతల భూదందాపై 'సాక్షి' వరుస కథనాలు అందించాలని నిర్ణయించింది. మొదటగా ముదపాక భూముల వ్యవహారంలో తప్పుడు జియోకాన్ సర్వేతో టీడీపీ నేతలు ఏ విధంగా చక్రం తిప్పారో ఇప్పుడు చూద్దాం..

– సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం



ముదపాక భూములు



- ముదపాక భూములను కొట్టేసేందుకు గత ప్రభుత్వం పన్నాగం
- టీడీపీ కార్యకర్తలు, నాయకులు పేర్లను సర్వేలో చేర్చిన వైనం
- అప్పటి ఎమ్మెల్యే బండారు కనుసన్నల్లోనే జియోకాన్ సర్వే
- ఇప్పటికీ ఆ భూములను కొల్లగొట్టేందుకు యత్నాలు
- అందుకే జగనన్న కాలనీలకు అడ్డు తగులుతున్న టీడీపీ నేతలు

పెందుర్తి మండలం ముదపాకలో 1, 38, 76 సర్వే నంబర్లలో సుమారు 955 ఎకరాల అసైన్డ్ భూములున్నాయి. ఆయా భూములను 40 ఏళ్ల కిందట 450 మంది రైతులకు కేటాయిస్తూ పట్టాలు జారీ చేసింది. నాటి నుంచి ముదపాక, శివారు గ్రామం గోవిందపురం రైతులు ఆ భూముల్లో జీడిమామిడి, ఇతర పంటలు వేసి ఫలసాయం పొందేవారు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ భూములకు గ్రహణం పట్టింది. 2015–16లో వీఎంఆర్డీఏ(అప్పట్లో వుడా) ఆయా భూములను ల్యాండ్ పూలింగ్ చేస్తుందన్న సమాచారంతో టీడీపీ నేతలు రంగంలోకి దిగారు. ల్యాండ్ పూలింగ్ ప్రకటన రాకముందే పక్కా ప్రణాళిక రచించారు. స్థానికంగా ఉన్న తమ బినామీల సాయంతో 'త్వరలో ప్రభుత్వం మీ భూములను లాక్కొంటుంది. అప్పుడు ఎకరాకు రూ.2 లక్షలకు మించి ఇవ్వదు. అదే మాకు ఆ భూములు ఇచ్చేస్తే రూ.10 లక్షలు ఇస్తాం' అని రైతులను ఆందోళనకు గురిచేసేలా ప్రచారం చేశారు. దీంతో అయోమయానికి గురైన రైతులు బినామీలు చెప్పినట్లే అడ్వాన్స్ కింద రూ.లక్ష, రెండు లక్షల చొప్పున తీసుకుని వారు ఎక్కడ సంతకాలు పెట్టమంటే అక్కడ పెట్టేశారు. దాదాపు 320 పట్టాలను ఇలా తెగనమ్ముకున్నారు. సుమారుగా 500 ఎకరాల భూములను మొత్తంగా రూ.10కోట్ల వరకు విక్రయించేశారు. వాస్తవంగా వీఎంఆర్డీఏ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.200కోట్లకు పైనే ఉంటుంది.

సర్వేలోనే మాయాజాలం

'ముదపాక అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డులు మాయమయ్యాయి. ఇక్కడ ఎన్ని ఎకరాల భూములన్నాయి.? ఎంత మంది రైతులకు ఆ భూములు కేటాయించారన్నది తెలియడం లేదు. ఆ రికార్డులు వెతికే పనిలో ఉన్నాం.' అని చెబుతూ ప్రభుత్వ ఆదేశాలతో జియోకాన్ సంస్థతో కలిసి అప్పటి అధికారులు సర్వే నిర్వహించారు. అయితే ఈ సర్వేలోనే అసలైన మాయాజాలం చోటుచేసుకుంటోంది. అప్పటి ప్రభుత్వం అండతో టీడీపీ నేతలు రైతులను భయపెట్టి లాక్కొన్న పట్టాలకు.. పుట్టుకొచ్చిన నకిలీ పట్టాదారులకు లబ్ధి చేకూర్చేలా సర్వే నిర్వహించారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.

రికార్డుల మాయాజాలం

ఈ విషయం తెలుసుకున్న అధికార యంత్రాంగం.. ముదపాక రికార్డులను పరిశీలించేందుకు ప్రయత్నించింది. అయితే సర్వే నంబర్లు 1, 38, 76లకు సంబంధించిన ఏ రికార్డులు లేవని స్థానిక రెవెన్యూ అధికారులు అసలు విషయం చెప్పారు. దీంతో చేసేది లేక ఆ రికార్డులు లేవని ప్రకటన చేస్తూ.. ఆ భూముల్లో ప్రస్తుతం అనుభవంలో ఉన్న రైతుల ఆధారంగా సర్వే చేసి అందరికీ న్యాయం చేస్తామని అధికారులు ప్రకటించారు. కానీ.. మరుసటి రోజే సర్వే నంబర్లు 1, 38లకు సంబంధించిన రికార్డులు లభించినట్లు ప్రచారం జరిగింది. వివాదానికి కేంద్ర బిందువైన సర్వే నంబర్ 76 రికార్డులపై స్పష్టత లభించలేదు. ఈ సర్వే నంబర్‌లోని భూముల్లోనే ఆక్రమణదారులు అక్రమంగా చెట్లు నరికేయడం, రోడ్లు వేశారు. ఇదే సర్వేలోని భూముల నుంచి ఆక్రమణ పర్వానికి తెరతీశారు. అందుకే 76 సర్వే నంబర్ రికార్డులు మాయమయ్యాయని స్పష్టమవుతుంది.

అంతా ఆయన కనుసన్నల్లోనే..

2017–2018 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం భూమి లేని పేదలకు గృహ నిర్మాణ పథకం కోసం ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించింది. ముదపాకలోని సర్వే నంబర్ 1, 76, 38లో అసైన్డ్‌దారులు, ఆక్రమణదారుల అంగీకారం తీసుకొని ఆ భూముల్లో ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించింది. జియోకాన్ సర్వే ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ సాంకేతిక సహకారంతో రెవెన్యూ, సర్వే విభాగాలు సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. ఇక్కడే టీడీపీ నేతలు చక్రం తిప్పారు. అక్కడ భూములు లేకపోయినా.. కొంతమంది టీడీపీ అనుచరుల పేర్లని సర్వేలో పొందుపరిచారు. కోట్ల రూపాయల విలువ చేసే భూములను తమ కబంధ హస్తాల్లోకి తీసుకునేందుకు పావులు కదిపారు. ఈ ఎంజాయ్‌మెంట్ సర్వేలో అవకతవకలు జరుగుతున్నాయని గుర్తించిన అప్పటి ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ నేతలతో పాటు బీజేపీ, వామపక్షాలు, ఇతర రాజకీయపార్టీలు వ్యతిరేకించాయి. ముదపాక భూముల్లో జరుగుతున్న అడ్డగోలు సర్వేను నిలుపుదల చేయాలంటూ ఆ భూముల వద్దనే ధర్నాలు చేశాయి. దీనిపై స్పందించిన అప్పటి అధికారులు ఎంజాయ్‌మెంట్ సర్వే పక్కాగా నిర్వహించేందుకు రెవెన్యూ, సర్వే, హార్టికల్చర్, వ్యవసాయ శాఖలతో కూడిన ఐదు బృందాలను ఏర్పాటు చేసినా.. టీడీపీ నేతలు మాత్రం తమ హస్తలాఘవాన్ని ప్రదర్శించారు. ముదపాకలో భూ రాబందులు వాలి.. ఆ భూములను కబ్జా చేసేస్తున్నాయంటూ నినదించినా.. సర్వేని తమకు అనుకూలంగా మార్చేసుకున్నారు. అందుకే ఇటీవల ఆ ప్రాంతంలో నిరుపేద లబ్ధిదారులకు జగనన్న కాలనీల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంటే.. దాన్ని అడ్డుకునేందుకు టీడీపీ నేతలు నానాయాగీ చేస్తున్నారు. తాము అడ్డగోలుగా దోచుకున్న భూములను పేదల పరం చేస్తుంటే ఓర్వ లేక ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ప్రధానంగా అధికారులపై, ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అయినప్పటికీ అర్హులకు అన్యాయం జరగకుండా.. పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతోంది.

మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

- డిప్యూటీ ప్లాటూన్ కమాండర్ అరెస్ట్
- మందుపాతర అమరుస్తుండగా కుట్రను భగ్నం చేసిన పోలీసులు

చింతూరు: వార్షికోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్న మావోయిస్టులకు ఎదురుదెబ్బ తగిలింది. కీలక నేతను అరెస్టు చేసి పక్కా వ్యూహంతో పోలీసులు చెక్ పెట్టారు. కూంబింగ్ నిర్వహించే పోలీసులను లక్ష్యంగా చేసుకుని చింతూరు మండలం లంకపల్లి అటవీప్రాంతంలో మందుపాతరలను అమర్చుతున్న డిప్యూటీ ప్లాటూన్ కమాండర్ ఉంగ అలియాస్ ఉంగాల్‌ను పట్టుకోగా కొంతమంది తప్పించుకున్నారని పోలీసులు చెబుతున్నారు.

2007లో దళ సభ్యుడిగా..

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో సుకుమా జిల్లా పాలోడు గ్రామానికి చెందిన మడకం ఉంగ అలియాస్ ఉంగాల్ 2007లో దళసభ్యుడిగా మావోయిస్టు పార్టీలో చేరినట్టు పోలీసులు తెలిపారు. గుత్తికోయ తెగకు చెందిన ఉంగాల్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో ప్రస్తుతం ప్లాటూన్–8 డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తున్నట్టు వెల్లడించారు. చింతూరు సబ్ డివిజన్‌తో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన సుమారు 37 కేసుల్లో ఇతని ప్రమేయం ఉందని వారు తెలిపారు.

ప్రధాన ఘటనల్లో ప్రమేయం : ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వివిధ ఘటనలకు సంబంధించి 2014 డిసెంబరులో 14 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతి, 2017 మార్చిలో 25 మంది, ఏప్రిల్‌లో 12 మంది, 2018 మార్చిలో 9 మంది, 2021 మార్చిలో 17 మంది, ఏప్రిల్‌లో 22 మంది జవాన్లు మృతి ఘటనలో ఇతని ప్రమేయమున్నట్లు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

- 2021 అక్టోబరులో చింతూరు మండలం మల్లంపేట వద్ద బూబీట్రాప్‌లు అమర్చిన ఘటన, నవంబరులో ఎటపాక మండలం చెరువుగుంపుకు చెందిన రాజ్‌కుమార్ కిడ్నాప్, హత్య, 2022 ఏప్రిల్‌లో చింతూరు మండలం సరివెల వద్ద ప్రైవేటు ట్రావెల్ బస్సు దగ్ధం ఘటనల్లో ఇతను పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.
- 2022 మేలో ఛత్తీస్‌గఢ్‌లో పోలీసు క్యాంపుపై దాడి, ఆగస్టులో తెలంగాణలోని కుర్నపల్లిలో ఇర్పా రాము అనే వ్యక్తి హత్య, ఈ ఏడాది జనవరిలో చింతూరు మండలం బుర్కనకోటలో సోయం సుబ్బయ్య హత్య, ఆగస్టులో మల్లంపేట వద్ద బూబీట్రాప్‌లు అమర్చిన ఘటనలో ఇతను ప్రధాన నిందితుడిగా కేసు నమోదైంది.



మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

రాజకీయాలు చేసే టీచర్లపై చర్యలు

- అల్లూరి జిల్లాలో విద్య, వైద్యం మెరుగు పడాలి
- 'జెడ్పీ స్థాయీ' సమావేశాల్లో పలు అంశాలపై సభ్యుల చర్చ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

సాక్షి, విశాఖపట్నం: 'ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో చాలామంది టీచర్లు రాజకీయాలు చేస్తున్నారు. అలాంటి వారిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో మిమ్మల్ని బాధ్యులను చేస్తూ మీపై మేమే చర్యలు తీసుకుంటాం' అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర హెచ్చరించారు. శనివారం ఒకటి నుంచి ఏడు వరకు జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగాయి. విద్యపై జరిగిన చర్చలో సభ్యులు కొంతమంది ఉపాధ్యాయుల తీరును ఆక్షేపించారు. ఇలాంటి వారు విద్యా బోధనకంటే రాజకీయాలు చేయడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని ఆరోపించారు. మునగపాక మండలం రాజుపేటలో స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రస్తుత సర్పంచ్‌తో కాకుండా మాజీ సర్పంచ్‌తో అక్కడి ఉపాధ్యాయుడు పతాకావిష్కరణ జరిపించారని, కానీ ఆయనపై ఏమీ చర్యలు తీసుకోలేదని ఆ జెడ్పీటీసీ సత్యనారాయణ సమావేశంలో పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుపడడం లేదని, టీచర్ల బోధనపై ఉన్నతాధికారులు దృష్టి సారించడం లేదని పెదబయలు, అరకు జెడ్పీటీసీలు మత్స్యలింగం, శెట్టి రోషిణిలు చెప్పారు.

ఈ నేపథ్యంలో చైర్‌పర్సన్ పై విధంగా స్పందించారు. గిరిజన పిల్లలు విద్యా బోధనను సరిగా అందుకోలేకపోతున్నారంటూ డీఈవో తరఫున హాజరైన అల్లూరి జిల్లా డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ చక్రధర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో ఆయన గిరిజన సభ్యులకు క్షమాపణ చెప్పారు. అల్లూరి జిల్లాలో కొన్ని ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అక్కడి సభ్యులు సభలో ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చైర్‌పర్సన్ మాట్లాడుతూ సభ్యుల ఆవేదనతో తానూ ఏకీభవిస్తున్నానని చెప్పారు. ముంచంగిపుట్టు సీహెచ్‌సీ వైద్యుడు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, పైగా ప్రశ్నించిన తనపైనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని వాపోయారు. ఏజెన్సీలో ఒక్కో వైద్యునికి ప్రభుత్వం రూ.2 లక్షలు జీతం ఇస్తున్నా సేవలు సక్రమంగా అందించకపోవడం శోచనీయమన్నారు.

నేడు రెండు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ముంచంగిపుట్టు: పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో ఈ నెల 24వ తేదీన విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖ ఈఈ ఎ.వి.ఎస్.అప్పారావు తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రాల మరమ్మత్తుల నిమిత్తం 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. రెండు మండలాల విద్యుత్ వినియోగదారులు సమస్యను గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.

గిరిజనుల జీవనోపాధికి పటిష్టమైన చర్యలు

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్ ఆదేశం
- గిరిజనాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



అనంతనాయక్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్,ఐటీడీఏ పీవో అభిషేక్



మాట్లాడుతున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్

సాక్షి, పాడేరు: గిరిజనుల జీవనోపాధిని పటిష్టమైన చర్యలు చేపట్టి మెరుగుపరచాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్ ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ సమావేశమందిరంలో శనివారం ఆయన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజనాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన భాషలు, గిరిజన సంప్రదాయ కళలు, నృత్యాలను పరిరక్షించి భావితరాలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

గిరిజన యువత వ్యవసాయ పనుల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తుంటారని, ఈ దిశగా వృత్తివిద్యను అందించి,ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యానికి నోచుకోని గిరిశిఖర గ్రామాలను గుర్తించి,అన్ని గ్రామాలకు విద్యుత్ సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.గిరిజన ప్రాంతాలలో సమస్యలు, తన దృష్టికి వచ్చిన అన్ని అంశాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ఆచార, సంప్రదాయ వ్యవహారాలపై అవగాహన పెంచుకుంటున్నామన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాగు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై ఆయన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, జాతీయ ఎస్టీ కమిషన్ అధికారులు పి.కె.పరీడా, జయంత్ జే.సరోడే, రాధాకాంత త్రిపాఠే, ఆర్.ఎస్.మిశ్రా, గిరిజన సంక్షేమశాఖ డీడీ కొండలరావు, ఐటీడీఏ ఏపీవోలు వెంకటేశ్వరరావు,ప్రభాకరరావు,టీసీఆర్ఎండ్‌టీఐ అధికారి చిన బాబు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సత్కారం

సాక్షి,పాడేరు: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్ శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్ సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కమిషన్ అధికారులను సత్కరించారు. అంతకముందు కలెక్టరేట్‌లోని అల్లూరి విగ్రహానికి అనంత్‌నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ ఎంపీడీవోలు



కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో శిక్షణ ఎంపీడీవోలు

సాక్షి,పాడేరు: కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ట్రైనీ ఎంపీడీవోలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.2022 బ్యాచ్‌కు చెందిన 34 మంది జిల్లాలో శిక్షణ పొందుతున్నారు. మరో వారం రోజుల్లో శిక్షణ పూర్తవుతుందని, అనంతరం తమ మండలాల్లో విధుల్లో చేరుతామని వారంతా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వారు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భూ సర్వే వివరాలు సకాలంలో అప్‌లోడ్

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూహక్కు, భూరక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సర్వే చేసిన భూముల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయాలని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏడు మండలాల సర్వేయర్లలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడు మండలాల్లో 78 మంది విలేజ్ సర్వేయర్లు, నలుగురు డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్‌స్పెక్టర్లు, తొమ్మిది మంది మండల సర్వేయర్లలో 13 టీమ్‌లు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 273 గ్రామాల్లో 1.601 లక్షల ఎకరాల్లో సర్వే పూర్తయిందన్నారు. సర్వే చేసి భూముల వివరాలను తప్పుల్లేకుండా అప్లోడ్ చేయాలని సూచించారు. విలేజ్ సర్వేయర్లు, నోడల్ అధికారులు అనుమతి లేకుండా సెలవులు పెట్టవద్దని, అందుకు విరుద్ధంగా పనిచేసిన వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె.దేవేంద్రుడు, డిప్యూటీ సర్వే అఫ్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, బాబూరావు, నాగభూషణం పాల్గొన్నారు.

సమాజహితానికి మేము సైతం

జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్లు విజయవంతంగా పనిచేస్తున్నాయి.గిరిజన గ్రామాల్లో సేవే పరమార్థంగా పనిచేస్తూ స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నాయి. మెరుగైన సమాజ స్థాపనకు మేము సైతం అంటూ తమ పాత్రను పోషిస్తున్నాయి. నేడు ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ప్రత్యేక కథనం..

- స్ఫూర్తిదాయకంగా సేవలు
- గురుతర బాధ్యత పోషిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

సాక్షి, పాడేరు: జిల్లాలో పాడేరు, అరకులోయ, చింతపల్లి, మర్రిపాలెం, రంపచోడవరం, చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం)యూనిట్లు సేవలందిస్తున్నాయి. రంపచోడవరం డిగ్రీ కళాశాలలో 2, చింతూరు డిగ్రీ కళాశాలలో 2, పాడేరు డిగ్రీ కళాశాలలో 4, చింతపల్లి డిగ్రీ కళాశాలలో 4, కొయ్యూరు మండలం మర్రిపాలెంలో రెండు, అరకులోయ డిగ్రీ కళాశాలలో నాలుగు యూనిట్లు ఉన్నాయి. ప్రతి యూనిట్‌లో వంద మంది చొప్పున డిగ్రీ విద్యార్థులు సమాజలో తమవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సేవలందిస్తూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటున్నారు. ప్రతి యూనిట్‌కు సీనియర్ అధ్యాపకుడు ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు.



పానిరంగిని గ్రామంలో పారిశుధ్య పనులు చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు (ఫైల్)



ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాడేరులో రక్తదానం చేస్తున్న పీవోలు, వలంటీర్లు (ఫైల్)

- కళాశాలకు దగ్గరలోని 9కిలోమీటర్ల లోపల ఉన్న కొన్ని గ్రామాలను ప్రతి ఏడాది దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
- దత్తత తీసుకున్న గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనం కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తున్నారు. నిరక్షరాస్యత, బాల కార్మికులు, అంటరానితనం, బాల్య వివాహాలు అరికట్టేలా ప్రజలు చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తున్నారు.
- గ్రామాల్లోని యువతీ, యువకులను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచడంతో పాటు గ్రామీణ విద్య, వైద్య వికాసానికి, జీవావరణ, పర్యావరణ పరిరక్షణ, భూ సంరక్షణ కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు.
- సీజనల్ వ్యాధుల నివారణతో పాటు ఇమ్యునైజేషన్ ప్రక్రియ, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే అవగాహన కార్యక్రమాల్లో వలంటీర్లు ముందుంటున్నారు. రక్తదాన శిబిరాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, డిగ్రీ కళాశాలల్లోనే రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. వలంటీర్లుగా ఉన్న విద్యార్థులు కూడా రక్తదానం చేస్తున్నారు.

దత్తత గ్రామాల్లో..

అరకులోయ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు కరసలగుడ, లిటిగుడ, పానిరంగిని, రవ్వలగుడ, సిమిలిగుడ, గద్యగుడ గ్రామాలను దత్తత తీసుకుని సేవలందిస్తున్నారు. ఆయా గ్రామాల్లో స్వచ్ఛభారత్ ద్వారా పరిశుభ్రతకు తమ వంతు కృషి చేస్తున్నారు. తాగునీటి ట్యాంకుల క్లీనింగ్, తాగునీటి వనరుల క్లోరినేషన్ పనులు చేపడుతున్నారు. డాక్టర్ ఎల్.వి.ప్రసాద్ నేత్ర విభాగం సహకారంతో ఇప్పటివరకు 120 మందికి నేత్రపరీక్షలు నిర్వహించి 75 మందికి శస్త్రచికిత్స చేయించారు.

భారీగా రక్తం సేకరణ

- పాడేరు డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో 190 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అరకులోయ డిగ్రీ కళాశాల పరిధిలో 123 యూనిట్ల రక్తం సేకరించి బ్లడ్‌ బ్యాంక్‌లకు అందజేశారు.

ఎంతో సంతృప్తి



ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా అందిస్తున్న సేవలు ఎంతో సంతృప్తినిస్తున్నాయి. తోటి గిరిజనులకు తాను విద్యార్థి దశలోనే సేవ చేయడం ఆనందాన్నిస్తోంది. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నాం. – పి.లక్ష్మి, డిగ్రీ ఫైనలియర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్, అరకు డిగ్రీ కళాశాల

సేవ కోసం ఎంతో శ్రమ



ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా విద్యార్థులంతా గిరిజనుల సేవకు ఎంతో శ్రమిస్తున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయం. – డాక్టర్ వనుము చిట్టబ్బాయి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు

సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం



సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చదువుతో పాటు సమాజాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. విద్యార్థుల ఉన్నతికి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. – వై.విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీవో, అరకు డిగ్రీ కళాశాల

మోదమ్మకు సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధి పూజలు



మోదకొండమ్మ తల్లిని దర్శించుకుంటున్న రాములు దంపతులు

సాక్షి,పాడేరు: స్థానిక మోదకొండమ్మతల్లిని పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధి, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అంబాసిడర్ రాములు శనివారం సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యం పూర్ణకుంభంతో పలికారు. రాములు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు రాములు దంపతులను సత్కరించారు. అమ్మవారి ఫొటో, ప్రసాదం అందజేశారు. సత్యసాయి సేవాసమితి జిల్లా ఇన్‌చార్జి గణేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రతాప్, కుజ్జులి మాస్టర్, ఉప్పల వెంకటరత్నం,శ్రీనాథుల శ్రీనివాస్,సిద్ధనాతి కొండలరావు పాల్గొన్నారు.

గిరిజన మ్యూజియం అద్భుతం

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత్‌నాయక్



గిరిజన మ్యూజియంలో విల్లు ఎక్కిపెట్టిన అనంత నాయక్

అరకులోయ టౌన్: ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలోని గిరిజన మ్యూజియం అద్భుతమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు, మాజీ ఎంపీ అనంత నాయక్ అన్నారు. శనివారం అరకులోయ పర్యటించిన ఆయన మ్యూజియంలో ఏర్పాటు చేసిన కళాఖండాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. మ్యూజియం ఆవరణలో అనంత నాయక్‌తో స్థానిక బీజేపీ నేతలు, అధికారులు సెల్ఫీలు తీసుకున్నారు. అంతకు ముందు హరితవ్యాలీ రిసార్ట్స్‌లో భోజనం అనంతరం పద్మాపురం ఉద్యానవనం సందర్శించారు. టాయ్‌ట్రైన్‌లో గార్డెన్ అందాలు, ట్రీహట్స్‌ను తిలకించారు. గార్డెన్‌లో చెట్టు మోడును అందంగా తీర్చిదిద్దడాన్ని చూసి నిర్వాహకులను అభినందించారు. ఆయనకు గార్డెన్ మేనేజర్ లకే బొంజుబాబు, వెలుగు ఏపీఎం అప్పయ్యమ్మ, వీవోఏలు మజ్జి బుల్లి, తదితరులు స్వాగతం పలికారు. గిరిజన మ్యూజియం విశిష్టతను మేనేజర్ మురళి వివరించారు. వ్యక్తిగత కార్యదర్శి పరిడా, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు జయద్, రాధ, రాష్ట్ర లైజన్ ఆఫీసర్ జి.చినబాబు, జిల్లా లైజన్ ఆఫీసర్ ఐ. కొండలరావు, ఐటీడీఏ ఏపీవోలు వెంకటరావు, ప్రభాకర్‌రావు, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, ఈవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు. సీఐ సీహెచ్ రుద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సంతోష్, కుమార్ బందోబస్తు నిర్వహించారు.



వనవాసీ కల్యాణ్ ఆశ్రమంలో అనాథ పిల్లలతో అనంత నాయక్

మత్స్యలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

హుకుంపేట: మండలంలోని మత్యగుండం మత్స్యలింగేశ్వర స్వామిని శనివారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత్‌నాయక్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు,సర్పంచ్ శాంతకుమారి, ఎంపీడీవో వెంకటరావు ఆయనను సత్కరించారు. అనంతరం మఠం గ్రామంలోని అంధ్రా వనవాసీ కల్యాణ ఆశ్రమాన్ని సందర్శించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. బీజేపీ నేతలు పాత్రుడు, మత్స్యకొండబాబు, సింహాచలం పాల్గొన్నారు.

క్రీడల్లో ‘మారేడుమిల్లి’ ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు, పీఈటీని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అరుణకుమారి

మారేడుమిల్లి : జిల్లా స్థాయి ఆటల పోటీలకు స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఎం.రామారావు తెలిపారు. ఎస్‌జీఎఫ్ అండర్ 14. అండర్ 17 విభాగంలో నియోజకవర్గ స్థాయి బాల, బాలికల ఆటల పోటీలను ముసురుమిల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో అండర్ 17 సీనియర్ విభాగంలో గొల్లోరి రవి వాలీ బాల్, డిస్కస్‌త్రో, జావెలిన్, కొండ్ల బుజ్జిబాబు ఖోఖో, కత్తుల శివసాయి నంద భవాని రెడ్డి షటిల్ బ్యాడ్మింటన్, త్రోబాల్ అండర్ 14 జూనియర్ బాలురు విభాగంలో కడబాల రాజారెడ్డి, పల్లాల బుజ్జి , ఖోఖోలో పల్లాల శివ శంకర్ రెడ్డి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని, పీఈటీ ప్రసాదరావును హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్పోర్ట్స్ మీట్‌లో..

ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్–2023 స్పోర్ట్స్ మీట్‌లో స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎం. నాగలక్ష్మి అండర్ 18 జావెలిన్ త్రో విభాగంలో బంగారు పతకం, అండర్ 16 విభాగంలో ఎస్. అమర్‌నాథ్ హైజంప్‌లో బ్రాంచ్ పతకం సాధించినట్టు ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు. ఈ నెల 17వ తేదీన కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జట్ల ఎంపికలో ప్రతిభ కనబరిచిన వీరు 21, 22 తేదీల్లో గుంటూరులో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరిని, పీఈటీ దూడ ప్రమోద్‌ను ఆమెతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి



COMMERCIAL SALE

- Commercial Property for Sale Land Building 1428 Sq.yds 24500 Builtup Area at Saidabad,Hyd. Rent getting 5 Lakhs. Ph: 9849090098 [HA-346]

FLAT FOR SALE

- Gajuwaka Police Station Backside L.V.Nagar 1050 Sft (2BHK) 1200 Sft (3BHK) Flats For Sale. Ready to Occupy. Cont : 70931 66570 [V- 2732]
- 2 BHK 800 Sft. 28 Sqy. UDS 2nd Floor North Facing near Satyam Junction Seethammadhara besides Jayabheri Showroom. Ph: 99899 02099, 96663 36999 [V-2150]
- 2 BHK 1000 Sft 40 Sqy UDS 5th Floor with Interior, North Facing at Thallavalasa Near Highway. Ph : 99899 02099, 96663 36999 [V- 2160]
- 1000 Sft New 2 BHK Flat For Sale at MVP Sector -9, S/F, C/Park, No GST, Include All Price 60 Lacs. Ph : 93464 66648, 82476 62687 [V- 2145]
- 3 BHK Flat 1645 Sft Road Facing at Madhurawada Flat For Sale. Contact : 92900 76667 [V-2139]
- 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2138]
- Flat For Sale in Visalakshi-nagar 2 BHK - 1050 Sft @ 6,000/-, Car Parking, Lift, etc. Ph : 79898 51977, 96031 86667 [V- 797305]
- 2 BHK, 12 yrs old, 1st Floor 925 Sft, North Facing Flat, U/D Share 38 Sq.Yds. at Dabagardens Near Center Point Hotel. No Brokers. Ph : 70328 71499 [V- 6600]
- Luxury Flats For Sale : 2 BHK - 1100 Sft, 3 BHK - 1550 Sft, with Car Parking, Lift, CCTV, Generator etc at H.B.Colony. Ph : 79898 51977, 96031 86667 [V- 797304]
- New 3 B/R 1800 Sft + 100 Sft Car Park E/F Each Floor 1 Flat @ P.M.Palem, Nr. SBI Bank, Sri Thulasinagar. Ph : 88855 40059, 93461 39269 [V- 4904]
- 3BHK 1800 Sft. N/E/F Floor one Flat near Saradhapeetam, Chinnamushidiwada. Loan available. Ph : 93987 12347, 80995 26669 [V- 2716]
- 2 BHK Flat Sale @ 29 Laks Only. at Sheelanagar.. S/F, First Floor, Car Parking, 350 Metes to Main Road. Cont : 88941 99419 [V-2975]
- వేపగుంట, కృష్ణరాయపురం, 955 Sft, 2 BHK, రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7632]
- లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925 sft, వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్‌పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్. 9396558800, 9246628802 [G-7658]
- Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel. Contact: Laxmi 9052410253 [H-788554]
- 1065 SFT, 1125 SFT 2BHK P.M PELAM LAST BUS STOP 1495 SFT GAYATRI COLLEGE BACK GATE. 9440129192, 9908718999. [C-776977]

HOUSE FOR SALE

- 3 Floors Building 2 BHK Each Floor, E/F @ Madhuranagar, Beside Muncipal School. Floor wise or Total Building For Sale. No Carparking. Ph : 93476 21599 [V-797411]
- పెందుర్తి జాత్రాదలో 130, 150 చ॥గ॥ ఇండువిడ్యువల్ G+1, 2 BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీటర్ల దూరంలో & 6 లైన్స్‌కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 797297]
- పెందుర్తి క్రొత్త హైవేకి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో E/F 130 చ॥ గ॥ సెల్లార్ + 2BHK క్రొత్త ఇండిపెండెంట్ ఇల్లులు (2) నిర్మించి ఇవ్వబడును. లోన్ సౌకర్యం. ఫోన్ : 81431 42265 [V- 2718]

స్థలం అమ్మకం

- విజయనగరం, పద్మావతినగర్, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ లే అవుట్‌లో వుడా అప్రూవ్ ప్లాట్ నెం. 208, 390 చ॥గ॥లు (40x80, West Facing) స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94401 23223 [V- 2136]

PLOT FOR SALE

- మధురవాడ ఏరియా బక్కన్నపాలెం వికలాంగుల ITI ప్రక్కన, B.N.Reddy Layoutలో, VUDA Approved 130, 167, 233, 267, 311, చ॥గల E/W/S Facing Plots అమ్మకంనకు కలవు. ఫోన్: 98481 82512, 96401 23102 [V-2156]
- Bheemili Beach Road Nr. Bluemarino Layout beside VUDA 200 Syd's Nidigattu 1000 & 1800 Sqyds Plots For Sale. Ph : 87591 99999 [V- 3220]
- 220 Sq.Yds VUDA Approved Plot at Gudivada Village Near Avanthi Engg College, Tagarapuvalasa. Plot For Sale. Ph : 92900 76667 [V-2140]
- శ్రీకాకుళంటౌన్, అరసవల్లి MLA మిల్క్ సెంటర్ దగ్గర 100 చ॥గ॥ (2 సెంట్లు భూమి) వైశాల్యం గల తూర్పు, ఉత్తర ఫేసింగ్ గలవి. 2 ప్లాట్లు అమ్మకమునకు కలవు. ఫోన్ : 95331 22308 [V-2134]
- 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797358]
- అత్యంత లాభాల ఫాం లాండ్ స్థలాన్ని, 5 లక్షల్లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకొని, స్థలం మరియు దాని ఫలసాయం విలువ కాకుండా, అదనంగా 9 లాభాలతో 50 లక్షల ఫలితాన్ని పొందుటకు. సంప్ర : 94925 24807 [V- 797360]
- సులభ వాయిదా పద్ధతిలో గజం 5 వేలు మాత్రమే. భోగాపురం టోల్‌గేట్ చేరువలో నేషనల్ హైవే 4 కి.మీ.లో మా స్వంత లే అవుట్, చుట్టూ కాంపౌండ్, 24x7 సెక్యూరిటీ, చందనం మొక్కలతో స్పా॥ రి॥. ఫోన్: 76720 16183 [V- 1754]
- GVMC 77వార్డులో 5 లక్షలకే 111 గజాలు 55 బిట్లు దగ్గరలో ఇల్లులు, బస్సులు, బజార్, స్పాట్ రిజిస్ట్రేషన్, EMI సదుపాయం కూడా కలదు. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 73864 14017 [V- 794486]
- Open Plots For Sale. VUDA Apporved Layout in Villas Project Anakapalli. Cont : 98480 39898, 70138 77535 [V-780432]
- Plot for Sale, Near Kothavalasa Clear Title with LP Number, Fully Developed 267 Sq.yards, East Facing. Cont : 70139 30509 [V- 2115]
- వేపగుంట దగ్గరలో లక్ష్మీపురం, రాంపురం మెయిన్ రోడ్‌కి దగ్గరలో ఇండివిద్యువల్ ఇల్లులు, స్థలంలు కలవు, పెందుర్తిలో – 240 చ॥గ॥లు VUDA Site కలవు. ఫోన్ : 96421 94369 [V- 11058]
- ఆనందపురం దగ్గర VUDA అప్రూవ్డ్ 167 మరియు 200 చ॥గ॥ Plots 40 Ft. రోడ్డుతో వెంటనే ఇంటిని కట్టుకొనుటకు అనువైన స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర : 94625 55999 [V- 2830]
- VMRDA ప్లాట్లు విశాఖసిటీకి మరియు స్కూల్స్ హాస్పటల్స్ అతి చేరువలో హైవేకి దగ్గరలో బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకం. ఫోన్ : 76740 53041, 99852 09088 [V- 1851]

SITE FOR SALE

- బోయపాలెం ఎదమవైపు Towards VZM హైవే ఆనుకొని రెండవ బిట్ N/F 30 అడుగుల రోడ్డు 600 గ॥ల అమ్మబడును. మధురవాడ గేటెడ్ కమ్యూనిటీ MVV Flats 2 BHK 825 Sft కారు పార్కింగ్. KGH జోన్‌లో 44 గజాలు న్యూ ఇండివిద్యువల్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ షాపు 3 ఫ్లోర్స్. ఫోన్ : 89637 83297 [V- 797319]

TO - LET

- 3 BHK For Rent, Flat No.23 Bhaskar Suvasa Apartment, Asilmetta, Near Vinis Mall up Road, Sampath Vinayagar Temple. Ph : 81060 86430, 98492 53588 [V- 659]
- Two 2 BHK in 2nd Floor, (1200 & 1350 Sft) Lift Available Four Halls in Ground & 1st Floor (1200 Sft 1350 Sft) For Rent. Suitable For Offices. Back Side of Murugan Temple, Near NAD Kotha Road. Cont : 98495 41472 [V- 5932]

TO - LET WANTED

- వైజాగ్‌లో 3000 ఇళ్ళు అద్దెకు కావలెను. భారతీయ నౌకాదళం సింధియా జంక్షన్ నుండి 20 కి.మీ పరిధిలో 3 నుండి 5 సం॥ లీజుపై ఇళ్ళను (1 / 2 / 3 BHK), రూ.3,500/– నుండి అద్దెకు తీసుకోవాలని భావిస్తోంది. డీలర్లు / బ్రోకర్లు / యజమానులు / RWAS అద్దెకు ఇళ్ళను లీజుకు ఇవ్వాలనుకునే వారు తమ ఆఫర్ వివరాలను enc. accommodation@gmail.com లేదా 0891–2812376కు కాల్ చేయవచ్చు. [V- 658]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

VILLA FOR SALE

- Super Premium Villas for Sale Beside CM Residence, Tadepalli, AP. 444 Sq.Yards, 8500 Sft with 4 Car Parking. West Facing. Ph : 93953 62464, 94901 96474 [V- 2155]

RENT

- G+3 Floors for Rent @ Sheela Nagar, Kims Icon Road, 8000Sq.ft. M: 9493792441 [HA-5614]



BUSINESS OFFER

- ప్రతి వ్యాపార వేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు (బ్రాండ్) పొందడానికి అనుకూలమైన అతిపెద్ద ప్లాట్ ఫారమ్ కొరకు సంప్ర: 8143614379. [H-788374]
- రాజకీయ రంగంలో అవకాశం, ఎదగాలనే తపనగల స్త్రీ/పు. జనసేవక్‌లు కావలెను. ఆర్థిక సహకారం లభించును. ఫోన్ : 7386275652, 7386425653 [H-793401]
- Patented product designs in the area of Solar, Fruit Processing, Tissue Paper available for IP Licensing. Contact : 8080676696 [U-13122]
- రెడీమేడ్ పూరి, చపాతి, పరోటాలు, (స్మాల్ /బిగ్‌సైజ్) బల్క్‌గా హోటల్‌కు, హాస్టళ్ళకు, ఫంక్షన్‌లకు, కాలేజీలకు, సూపర్ మార్కెట్లకు సప్లై చేయబడును. డీలర్స్ కావలెను. 9032063116 [G-801108]
- ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ కావలెను. సంప్రదించండి. ✆ : 96633 63813 & 79950 63813 [R-110]

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]

MARRIAGE SERVICE

- మీ అమ్మాయి / అబ్బాయి పెళ్ళి సంబంధం చూడాలనుకుంటున్నారా ? కాపు, తెలగ, వెలమ, రాజుల, గవర, యాదవ, SC, ST, క్రిష్టియన్, 1st, 2nd అన్ని కులాల వారికి చూడబడును. (సిద్ధు). ఫోన్ : 79970 19890 [V- 1752]

OLD AGE HOME

- వృద్ధులకు మంచాన ఉన్నవారికి అహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం॥ మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 660]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2159]



- Madhurawada Opp. Cricket Stadium Commercial Space (2000x4 Floors) N/E Corner 60 Ft Road. Suitable for Banks, Institutions, Retail etc. Ph : 93986 85708 [V- 11127]
- బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మహిళా బ్రాంచ్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ప్రొసెసింగ్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వయస్సు 22 సం॥లోపు. ఫోన్ : 63029 02784 [V-797317]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221638]
- విశాఖ మద్దిలపాలెంలో లేడీ సెక్యూరిటీ గార్డులు 25 మంది కావలెను. జీతం: 8 గంటలకు 12,000/-, 12 గంటలకు 16,500/-. ESI & PF. ✆ 7093931732. [B-1206653]
- Wanted Exp. Receptionist, Security Guards, House Keeping Staff. Easha Elite Hotels, Leelamahal Jn. Ph : 89193 16485 [V- 4969]
- విశాఖపట్నం పెదవాల్తేరు ఏరియాలో పనిచేయుటకు పై గేట్ ఆఫ్‌లో అనుభవం కలిగిన Male సెక్యూరిటీ గార్డులు కావలెను. వయస్సు : 45సం॥లోపు, 10th పాస్, జీతం : 14,000/- డ్యూటీ : 12 గం॥లు. ఫోన్ : 97011 56864, 81064 43534 [V-11126]
- Competitive Faculty (Arthmetic, Reasoning, General Studies) Campus L-Kota Timing : 3.00 - 6.00 pm. Forward Resume to Ph : 92467 14392 [V- 5931]
- Wanted Female EM Teacher for Classes 1st to 3rd Std. & Subject Teachers for Classes 4th to 7th Std. Maths, Hindi, Telugu, English. Old Post Office. Contact : 95811 26947 [V- 797359]
- నిరుద్యోగులారా ! మీకు శుభవార్త. తొందరగా డబ్బు సంపాదించాలంటే రియల్ ఎస్టేట్ ఒక్కటే మార్గం రండి! మా దగ్గర అసోసియేట్‌గా చేరండి, ప్రతి నెల ఫిక్సడ్ జీతం ఇవ్వబడును. ఇంటర్వ్యూ : Sep - 27. ఫోన్ : 72889 68573 [V-780473]
- కొత్తవలస దగ్గర మా తోటలో ఉండి వ్యవసాయ పనులు చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఇల్లు, కరెంట్ ఇచ్చి నెలకు 16,000/-. సంప్ర : 98481 10029 [V- 797298]
- Wanted Car Driver we will provide Accommodation. Qlf : 10 Pass/Fail. Near Marripalem. Ph : 84989 55446, 70084 61445 [V- 11693]
- వైజాగ్‌లో ఫుడ్, రూం సదుపాయంతో ఆటోనగర్, షీలానగర్‌లో మా షాపింగ్‌మాల్ గొడౌన్స్ (Ware House) నందు పనిచేయుటకు 19-35 వయసు గల యువకులు కావలెను. జీతం : 10,000/- టు 13,000/-. ఫోన్ : 97046 37370, 97051 94330 [V-11115]
- Wanted VRS/Retd., House wifes, 10th Pass. Age : 25 Yrs. & Above, Part/Full. Cont : 79894 73891 [V- 11692]
- రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122 [B-1206736]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221708]
- ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040–41892546 [G-7820]
- రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) విజయవాడ. ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు M/F కావలెను. భోజనం+వసతి కలదు. జీ: 15-16 వేలు ✆ 960 320 3355, 8247 500 792 [B-1206735]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. స్త్రీ వసతి + భోజనం. జీతం: 18K. హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899 [HA-631]
- హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45సం॥లోపు ఆడ పనివాళ్ళు కావలెను.జీతం:15,000/ భోజన వసతి కల్పించబడును.ఫోన్ : 9059263326 [HA-12267]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]
- సత్యం హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్ : 8019117633 [HA-597]
- Wanted Reporters in Each Mandal. All The Districts, Immediate Appointment @ swathi news. Ph : 7997733373 [H-788318]
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వార్డెన్స్, లేడీవంట మనుషులు, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ఫోన్.9515647797, 8391086931 [HA-11779]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం